క్లుప్తంగా

మున్సిపాలిటీ అభివృద్ధే లక్ష్యం

వైస్ చైర్మన్ వెంకట్‌రాంరెడ్డి



నూతన బోరును వేయిస్తున్న వెంకట్‌రాంరెడ్డి, తదితరులు

శంకర్‌పల్లి: మున్సిపాలిటీ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకట్‌రాంరెడ్డి పేర్కొన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని 3వ వార్డులో నూతన బోరు మోటార్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు నీటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వర్షాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కాచి చల్లార్చిన నీటినే తాగాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు సాత ప్రవీణ్‌కుమార్, బాలకృష్ణ, మోహన్‌గౌడ్ పాల్గొన్నారు.

కార్గిల్ యుద్ధ వీరులకు నివాళి



అమరవీరుల చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ సైనికులు

మొయినాబాద్: కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా మండల కేంద్రంలో బుధవారం పెద్ద మంగళారానికి చెందిన మాజీ సైనికులు కార్గిల్ యుద్ధ వీరులకు నివాళి అర్పించారు. కార్గిల్ యుద్ధంలో అమరులైన యుద్ధవీరుల సేవలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో మాజీ సైనికులు తదితరులు పాల్గొన్నారు.

రోజంతా ముసురు

ఈసీవాగుకు కొనసాగుతున్న వరద



నిండుగా పారుతున్న ఈసీవాగు

చేవెళ్ల: మండలంలో రోజంతా ముసురు వాన పడుతూనే ఉంది. దీంతో బుధవారం ప్రజలంతా ఇళ్లకే పరిమితమయ్యారు. ఎగువన వికారాబాద్ జిల్లాలో కురుస్తున్న వర్షాలతో మండలంలోని దేవరాంపల్లి వద్ద ఉన్న ఈసీవాగు అలుగు పారుతుంది. ఈ వరద రెండు మూడు రోజుల నుంచి కొనసాగుతునే ఉంది. రైతుల పంట పొలాల్లో నీట మునిగాయి. దీంతో వ్యవసాయ పనులు చేసేందుకు కూడా వీలు లేకుండాపోయింది. వరుస వర్షాలకు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి.

కాల్వలకు మరమ్మతులు

అంబాపురం చెరువులోకి భారీగా వరద నీరు



చెత్త చెదారాలను తొలగిస్తున్న సర్పంచ్ వెంకట్‌రెడ్డి

నందిగామ: ఏకధాటిగా కురుస్తున్న భారీ వర్షాలకు చెరువులు, కుంటలు నీటితో నిండిపోయాయి. మండల కేంద్రమైన నందిగామలోని అంబాపురం చెరువులోకి భారీగా వరదనీరు ప్రవహిస్తుంది. చెరువులోకి వచ్చే పాటు కాల్వలో చెత్త చెదారం పేరుకుపోవడంతో స్థానిక సర్పంచ్ వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు గ్రామస్తులు బుధవారం మరమ్మతులు చేపట్టారు. వరద ఇలాగే కొనసాగితే త్వరలోనే చెరువు అలుగు పారుతుందని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేశారు.

బ్రిడ్జి నిర్మాణానికి మోక్షమెన్నడో?



వంతెన లేని కోమరబండ వాగు

- కాగితాలకే పరిమితమైన ప్రతిపాదనలు
- ఇబ్బందులు పడుతున్న వృద్ధులు, మహిళలు
- బ్రిడ్జి నిర్మించాలని కోరుతున్న ప్రజలు

షాబాద్: మండలంలోని కోమరబండ- రేగడిదోస్వాడ గ్రామాల మధ్య వాగుపై బ్రిడ్జి నిర్మించకపోవడంతో సరైన రహదారి లేక స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దశాబ్దాలుగా సమస్య పరిష్కారం కాకపోవడంతో ప్రతి సంవత్సరం వర్షాకాలంలో ఆ మార్గంలో రాకపోకలు నిలిచిపోతున్నాయి. బ్రిడ్జి నిర్మిస్తే కోమరబండ నుంచి రేగడిదోస్వాడ, నాగర్‌గూడ, చేవెళ్లకు వెళ్లడానికి సులభంగా ఉంటుంది. రహదారి సౌకర్యం సరిగ్గా లేకపోవడంతో కోమరబండ, రేగడిదోస్వాడ, తిర్మలాపూర్, బొబ్బిలిగామ ప్రజలకు తిప్పలు తప్పడం లేదు. ఈ నాలుగు గామాల ప్రజలు పనులకు, విద్యార్థులు పాఠశాలకు వెళ్లేందుకు ఇబ్బందులు తప్పడం లేదు. వాగులో పెద్ద పెద్ద గుంతలు ఉండడంతో వాగుదాటే ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని సమయంలో వృద్ధులు, మహిళలు, విద్యార్థులు భయాందోళన చెందుతున్నారు. వాగులో పడి ఇప్పటి వరకు ముగ్గురు మృతి చెందారు. పలువురికి గాయాలపాలైన ఘటనలూ ఉన్నాయి. వాగు అవతల వ్యవసాయ భూములు ఉండటంతో నిత్యం ఇబ్బందులు పడుతూ వాగు దాటాల్సి వస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అధికారులు స్పందించాలి



వందలాది మంది రైతులతో పాటు నాలుగు గ్రామాల ప్రజలకు ప్రధాన రహదారి కావడంతో బ్రిడ్జి నిర్మాణానికి అధికారులు స్పందించాలి. వాగుపై హైలెవెల్ కాజ్‌వే నిర్మిస్తే కష్టాలు తీరుతాయి.

–సుభాష్, కోమరబండ

ఇబ్బందులు పడుతున్నాం..



వాగు దాటే క్రమంలో రైతులు, మహిళలు, వృద్ధులు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. వాగులో పెద్ద పెద్ద గుంతలు ఉన్నాయి. వాగు దాటాలంటే కుస్తీ పట్టాల్సివస్తోంది.

– మాధవరెడ్డి, కోమరబండ

ప్రతిపాదనలకే పరిమితం

వాగులో హైలెవల్ కాజ్‌వే నిర్మాణానికి రూ..2 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించినట్లు సంబంధిత శాఖాధికారులు పేర్కొంటున్నారు. కానీ, దాని పురోగతిపై పట్టించుకునే వారే కరువయ్యారు. వాగుపై బ్రిడ్జి నిర్మించి తమ కష్టాలు తీర్చాలని పరిసర గ్రామ ప్రజలు కోరుతున్నారు.

వరద నీటిని ఆపితే కఠిన చర్యలు

ఎమ్మెల్యే కాలె యాదయ్య

మొయినాబాద్‌రూరల్: మండలంలోని అమ్డాపూర్ సమీపంలో గల ఈసీవాగు వరద నీటికి అడ్డుకట్టలు వేస్తే కఠిన చర్యలు తప్పవని ఎమ్మెల్యే కాలె యాదయ్య హెచ్చరించారు. అధికారుల నిర్లక్ష్యంతో పంటలు నీట మునుగుతున్నాయని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం అమ్డాపూర్ గ్రామస్తులు ఎమ్మెల్యే కాలె యాదయ్యను కలిసి ఈసీవాగు నీటిని ప్రవాహన్ని మట్టిపోసి ఆపుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇరిగేషన్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వెంటనే మట్టిని తొలగించాలని సూచించారు. ఈ వాగు చుట్టూ పక్కల గ్రామాలైన అమ్డాపూర్, కాశీంబౌలి, అటు శంషాబాద్ మండలం, మల్కారం, సుల్తాన్‌పల్లి గ్రామాలు వాగు చుట్టూ పక్కల ఉండటంతో పంటలు నీట మునిగి రైతులు నష్టపోకుండా వాగును వెడల్పు చేయాలని సూచించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో గోపికృష్ణారెడ్డి, జితేందర్‌రెడ్డి, వెంకటరెడ్డి, మైపాల్‌రెడ్డి, రాంరెడ్డి, సైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేను కలిసిన అమ్డాపూర్ గ్రామస్తులు

కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ గ్రామ కమిటీ ఎన్నిక



నియామక పత్రం అందజేస్తున్న నాయకులు

షాద్‌నగర్‌రూరల్: మండలంలోని రాసుమళ్ళగూడలో బుధవారం కాంగ్రెస్ పార్టీ బీసీసెల్ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. షాద్‌నగర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో బీసీ సెల్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా శ్రీను, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రవి, ఉపాధ్యక్షుడిగా ఎత్తిన కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా నవీన్, కార్యదర్శిగా దర్శన్, కోశాధికారిగా రాజు, గౌరవాధ్యక్షుడిగా యాదయ్యలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నాయకులు నాగి సాయిలు, రాజేష్‌రెడ్డి, శివ రాములు పాల్గొన్నారు.

త్వరలో రోడ్డు విస్తరణ పనులు

పాత జాతీయ రహదారిని పరిశీలించిన అధికారులు

షాద్‌నగర్‌రూరల్: పట్టణ చౌరస్తా నుంచి అన్నారం వైజంక్షన్ వరకు గుంతల మయంగా మారిన పాత జాతీయ రహదారిని బుధవారం మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, కమిషనర్ వెంకన్న, ఆర్‌అండ్‌బీ అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. పాత జాతీయ రహదారి విస్తరణకు ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ప్రత్యేక చొరవ తీసుకొని నిధులు మంజూరు చేయించారని తెలిపారు. ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తుండటంతో రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం కాలేదన్నారు. కాంగ్రెస్, బీజేపీ నేతలు స్వార్థ ప్రయోజనాల కోసం రాజకీయాలు చేయడం సరికాదని చెప్పారు. పాత జాతీయ రహదారి నిర్మాణం త్వరలో పూర్తి చేయనున్నట్లు తెలిపారు.



రోడ్డును పరిశీలిస్తున్న అధికారులు

స్ఫూర్తిప్రదాత సాహు మహరాజ్



సాహు చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నాయకులు

చేవెళ్ల: ప్రజాస్వామ్య పాలనకు పునాదులు వేసిన బహుజనోద్యమ మహనీయుడు ఛత్రపతి సాహుజీ మహరాజ్ అని బహుజన్ సమాజ్‌పార్టీ రాష్ట్ర కార్యదర్శి విజయార్య క్షత్రియ అన్నారు. బుధవారం నియోజకవర్గం అధ్యక్షుడు జి. చందు ఆధ్వర్యంలో రిజర్వేషన్ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొల్హాపూర్ సంస్థాన మహారాజు ఛత్రపతి సాహు మహరాజ్ తన రాజ్యంలో వెనకడిన కులాలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించిన సందర్భంగా ఈ రోజును రిజర్వేషన్ల దినోత్సవంగా జరుపుకొంటున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. సమాన అవకాశాలు, ఎవరి జనాభా ఎంతో వారికి అంతా వాటా అనే సామాజిక న్యాయ సూత్రాన్ని పాటిస్తూ దేశానికి ఆదర్శప్రాయంగా నిలిచారని చెప్పారు. కార్యక్రమంలో బీఎస్పీ పార్టీ జిల్లా కార్యదర్శి అబ్రహం లింకన్, నియోజకవర్గం ఇన్‌చార్జి రాజ మహేంద్రవర్మ, ప్రధాన కార్యదర్శి జామ చంద్రం, చేవెళ్ల మండల అధ్యక్షుడు మొకరం కుమార్, నవాబుపేట అధ్యక్షులు కడ్పర్ల సుధాకర్, మొయినాబాద్ మండల అధ్యక్షులు కాశీ విశ్వనాథ్, మాజీ మండల అధ్యక్షులు ప్రభుచరణ్, నాయకులు ప్రభాకర్, మహేశ్, తదితరులు ఉన్నారు.

మణిపూర్ ఘటన పూర్తి బాధ్యత కేంద్రానిదే..

పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు

షాద్‌నగర్: మణిపూర్‌లో జరుగుతున్న అరాచక ఘటనలపై కేంద్రం పూర్తి బాధ్యత వహించాలని పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు. మణిపూర్‌లో క్రైస్తవులపై, చర్చిలపై దాడులకు నిరసనగా బుధవారం పట్టణంలోని పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హాజిపల్లి రోడ్డులోని చర్చి నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు మౌనంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ గోపాల్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మణిపూర్‌లో మహిళలపై అరాచకం జరుగుతున్నా ప్రధాని మౌనంగా ఉండటం సరికాదన్నారు. అరాచకాలను, హింసను ప్రేరేపిస్తే సహించేది లేదని హెచ్చరించారు. మణిపూర్ ఘటనపై కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని ప్రధాని, హోంమంత్రులు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు జోసఫ్ అంజన్న, ఉపాధ్యక్షుడు డానియల్ రాజ్, స్వామిదాస్, అభిషేక్ అబ్రహం, డేవిడ్, నవీన్‌కుమార్, కృష్ణపాల్, జ్ఞాన ప్రకాష్, బిల్లీగ్రామ్, ఎజ్కెల్, రాజేష్, లాజరస్, సంపత్, సుధీర్, రవితేజ, శ్రీకాంత్, రవి, మురళీ, దేవయ్య, జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

పర్యావరణ పరిరక్షణకు కృషి



షాబాద్: మొక్కలు పంపిణీ చేస్తున్న సర్పంచ్, ఎంపీటీసీ

ఎంపీడీఓ శరత్‌చంద్రబాబు

కొత్తూరు: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంపీడీఓ శరత్‌చంద్రబాబు పేర్కొన్నారు. 9వ విడత హరితహారంలో భాగంగా బుధవారం మండలంలోని సిద్ధాపూర్‌లో సర్పంచ్ తులశమ్మతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నాటిన మొక్కలను సంరక్షించడానికి కంచెలు ఏర్పాటు చేయడంతో పాటు నీటి వసతిని కల్పిస్తున్నట్లు వివరించారు. మొక్కలు నాటడం వల్ల అడవుల శాతం పెరిగి సకాలంలో వర్షాలు కురవడంతో పాటు స్వచ్ఛమైన ఆక్సిజన్ లభిస్తుందన్నారు. అడవుల శాతం తగ్గితే భవిష్యత్ తరాలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. హరితహారం కార్యక్రమంలో యువత, ప్రజాప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బాలయ్య, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి

షాబాద్: మానవ మనుగడకు చెట్లే ఆధారమని, ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని ముద్దెంగూడ గ్రామ సర్పంచ్ కుర్వ జయమ్మ, ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య అన్నారు. బుధవారం మండలంలోని ముద్దెంగూడలో ప్రజలకు మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి హరిత హారాన్ని విజయవంతం చేయాలన్నారు. వ్యవసాయ పొలాల్లో, పొలం గట్ల వెంట కూడా మొక్కలు నాటాలన్నారు. గ్రామంలో పచ్చదనం-పరిశుభ్రత ఉండాలంటే మొక్కలు నాటాలన్నారు. అనంతరం మొక్కల పెంపకంతో కలిగే లాభాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సామ ప్రతాప్‌రెడ్డి, నాయకులు నర్సింహులు, సుదర్శన్, వెంకటేష్‌గౌడ్, భూపతిరాజు, పంచాయతీ సిబ్బంది తదితరులున్నారు.



మొక్కలు నాటుతున్న ఎంపీడీఓ, సర్పంచ్

జర్నలిస్టుల పోస్టుకార్డు ఆందోళన



పోస్టు కార్డు ఉద్యమంలో పాల్గొన్న జర్నలిస్టులు

షాద్‌నగర్: జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) షాద్‌నగర్ ప్రింట్ మీడియా అధ్యక్షుడు శ్రీశైలం డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని పోస్టాఫీసు వద్ద జర్నలిస్టులు పోస్టు కార్డు ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీశైలం మాట్లాడుతూ.. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ సాధనలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషించారని చెప్పారు. ప్రత్యేక రాష్ట్రంలో జర్నలిస్టుల బతుకులు మారుతాయని భావించినా నిరాశే మిగిలిందన్నారు. ఇళ్ల స్థలాలు, ఇళ్లు మంజూరు, హెల్త్ కార్డులు తదితర విషయాల్లో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. సీఎం కేసీఆర్ హామీ ఇచ్చి ఏళ్లు గడుస్తున్నా ఫలితం లేదని విమర్శించారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ఏకరువు పెడుతూ సీఎం కేసీఆర్‌కు ప్రగతి భవన్‌కు చేరేలా పోస్టుకార్డు రాసే ఆందోళన కా ర్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

మోకిలను మున్సిపాలిటీగా చేయండి

జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు రవీందర్‌గౌడ్

శంకర్‌పల్లి: మోకిలను మున్సిపాలిటీగా ఏర్పాటు చేయాలని జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు, మిర్జాగూడ సర్పంచ్ గొండ్ల రవీందర్‌గౌడ్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని మోకిలలో మండల సర్పంచ్‌లతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. శంకర్‌పల్లి మండలంలోని శేరిగూడ, కొండకల్, మోకిల, మోకిలతండా గ్రామాలను శంకర్‌పల్లి మున్సిపాలిటీలో విలీనం చేస్తారనే పుకార్లు వినిపిస్తున్నాయన్నారు. శంకర్‌పల్లి మున్సిపాలిటీలో కలపకుండా మోకిల గ్రామాన్ని మున్సిపాలిటీగా ఏర్పాటు చేయాలన్నారు. మండలంలోని శేరిగూడ, కొండకల్, మోకిలతండా, పిల్లిగుండ్ల, మహారాజ్‌పేట్, దొంతాన్‌పల్లి, గోపులారం, ఇరుకుంట తండా, జనవాడ, మిర్జాగూడ గ్రామాలను కలిపి మోకిల మున్సిపాలిటీగా ఏర్పాటు చేస్తే అందరికి బాగుంటుందన్నారు. మంత్రి సబితారెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ అనితారెడ్డి, ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య, ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డిలను కలిసి వినతి పత్రాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు నర్సింహారెడ్డి, సత్యనారాయణ, శ్రీనివాస్, సత్యనారాయణరెడ్డి, ఎంపీటీసీ సురేందర్‌రెడ్డి, శంకర్‌పల్లి మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకటేష్, మాజీ చైర్మన్ రాజునాయక్, నాయకులు గొడిచర్ల నర్సింహ, శంకర్‌నాయక్, సుధాకర్, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న సర్పంచ్‌లు

ప్రెస్‌క్లబ్ భవన నిర్మాణాలకు నిధులు మంజూరు

షాద్‌నగర్: నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ప్రెస్‌క్లబ్ భవనాల నిర్మాణాలకు ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ నిధులు మంజూరు చేయించారు. కొత్తూరుకు రూ.30లక్షలు, నందిగామకు రూ.30లక్షలు, కొందుర్గుకు రూ.30 లక్షలు, జిల్లేడు చౌదరిగూడకు రూ.30లక్షలు, కేశంపేటకు రూ.30లక్షలు, షాద్‌నగర్‌కు రూ.50లక్షలు మంజూరయ్యాయి. అలాగే, కొందుర్గులో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.30లక్షలు మంజూరు చేశారు. ప్రభుత్వం ఎస్‌డీఎఫ్ నిధుల నుంచి మొత్తం రూ.2.30కోట్లుతో పరిపాలన అనుమతులను మంజూరు చేసింది.

జీపీ కార్మికుల డిమాండ్లను పరిష్కరించండి



కేశంపేట: సమ్మెలో పాల్గొన్న జీపీ కార్మికులు



మొయినాబాద్‌రూరల్: సమ్మెలో మాట్లాడుతున్న ఆంజనేయులుగౌడ్



షాద్‌నగర్: మద్దతు తెలిపిన బీజేపీ నేతలు

కేశంపేట: గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మె బుధవారం 20వ రోజుకు చేరింది. ప్రభుత్వం తమ ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రతతో పాటు కనీస వేతనాలను అందించాలని కోరారు. కార్యక్రమంలో రాంచంద్రయ్య, రవి, జంగయ్య, పద్మ, రవికుమార్, రాములమ్మ, రోశయ్య తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమస్యలు పట్టవా?

మొయినాబాద్‌రూరల్: జీపీ కార్మికుల తమ డిమాండ్లను పరిష్కరించాలని 20 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండల పంచాయతీ కార్మికుల అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. జీపీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించక పోవడం శోచనీయమన్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, గుర్తింపు కార్డులు అందించాలని, పర్మినెంట్ చేయాలని, వేతనాలు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రవీణ్‌కుమార్, భారతమ్మ, లక్ష్మమ్మ, రత్నం, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న జీపీ కార్మికుల సమ్మె

షాద్‌నగర్: పంచాయతీ కార్మికుల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని బీజేపీ నేత, పాలమూరు చారిటబుల్ ట్రస్టు చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మెకు బుధవారం బీజేపీ నేతలు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. పంచాయతీ కార్మికులకు ప్రభుత్వం సరైన జీతాలు ఇవ్వడం లేదని, వారితో వెట్టిచాకిరి చేయించుకోవడం సరికాదని ఆరోపించారు. చాలీచాలని వేతనాలతో దుర్భరమైన జీవనం అనుభవిస్తున్నారని వాపోయారు. ప్రభుత్వం కార్మికులకు బీమా సౌకర్యం కల్పించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు శ్యాంసుందర్, నర్సింహ్మా, అశోక్, రమణ, నరేందర్‌రెడ్డి, నర్సింలు, రమేష్, పంచాయతీ కార్మికులు సురేష్, యాదయ్య, జంగమ్మ, కృష్ణయ్య, చంద్రమ్మ, కమలమ్మ, భాగ్యమ్మ, రాజు, చెన్నయ్య, నర్సింలు, జంగమ్మ, సిద్ధమ్మ పాల్గొన్నారు.

రోడ్లన్నీ గుంతలమయం



గుంతల్లో వరినాట్లు వేస్తున్న కాంగ్రెస్ నాయకులు

- శంకుస్థాపన చేసినా పనులెందుకు ప్రారంభం కాలేదు
- పీసీసీ ప్రధాన కార్యదర్శి శంకర్
- వరినాట్లు వేసిన కాంగ్రెస్ నేతలు, చేపల గాలాలు వేసిన బీజేపీ నాయకులు
- గుంతల రోడ్డుపై వినూత్న నిరసనలు

షాద్‌నగర్: పట్టణంలోని పాత జాతీయ రహదారి విస్తరణ పనులకు శంకుస్థాపన చేసినా పనులు ఎందుకు ప్రారంభించలేదని పీసీసీ ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ ప్రశ్నించారు. షాద్‌నగర్ పట్టణ చౌరస్తా నుంచి అన్నారం వైజంక్షన్ వరకు ఉన్న పాత జాతీయ రహదారి పూర్తిగా గుంతల మయంగా మారడంతో బుధవారం కాంగ్రెస్ నేతలు వరినాట్లు వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ.. పాత జాతీయ రహదారి గుంతల మయంగా మారడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వర్షాలు కురుస్తుండటంతో గుంతల్లో నీరు నిలిచి ప్రమాదభరితంగా ఉన్నాయన్నారు. రోడ్డుపై మోకాళ్లలోతు గుంతలు ఏర్పడి తరుచుగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్న అధికారులు, పాలకులు ఎందుకు పట్టించుకోవడం లేదని నిలదీశారు. రహదారి విస్తరణకు స్థాపన చేసినా ఎందుకు పనులు ప్రారంభించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్లపై ఏర్పడిన గుంతల్లో మంత్రి కేటీఆర్ చిత్రపటాన్ని వేసి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు బాబర్‌ఖాన్, రఘు, కొంకళ్ళ చెన్నయ్య, రాజు, చల్లా శ్రీకాంత్‌రెడ్డి, సుదర్శన్, సీతారాం, నాగమణి, ముబారక్, అశోక్, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో..

గుంతలమయంగా మారిన పాత జాతీయ రహదారిపై బీజేపీ నేతల ఆందోళన చేపట్టారు. రహదారిపై ఉన్న గుంతల్లోని నీటిలో చేపల గాలాలు వేసి, ప్లకార్డులు పట్టుకొని గుంతల్లో నిలబడి వినూత్న నిరసన తెలిపారు. కార్యక్రమంలో శ్రీవర్ధన్‌రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, అందెబాబయ్య, భూపాలాచారి, వంశీకృష్ణ, వెంకటేష్, మోహన్‌సింగ్, అశోక్, లక్ష్మీకాంత్, నర్సింహ్మ, శ్రీనివాస్‌చారి, శివకుమార్, సందీప్, బాల్‌రాజ్, శ్రీశైలం, మల్లేష్, శ్రవణ్, వెంకటయ్య, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.